ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేది: 01.07.2026 సమయం: 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. బడ్జెట్ లక్ష్యాలను చేరుకోవడానికి వివిధ మార్గాల నిధుల సమీకరణపై అధికారులు దృష్టి సారించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు.
2. కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలనా వైఫల్యాలపై బహిరంగ చర్చకు రావాలంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు తారక రామారావు సవాల్ చేశారు.
3. బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ పేరును హేళన చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను కేంద్ర మంత్రి బండి సంజయ్ , బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావులు తీవ్రంగా ఖండించారు.
4. కరీంనగర్ లో స్థానికంగా నీటి కొరత ఉన్నప్పటికీ మేడిగడ్డ బ్యారేజీ నుండి నీటిని మళ్లించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని మాజీ మంత్రి హరీష్ రావు ఆరోపించారు.

**CM-BUDGET:**

ఆదాయ వనరుల పెంపుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. బడ్జెట్ లక్ష్యాలను చేరుకోవడానికి వివిధ మార్గాల ద్వారా నిధుల సమీకరణపై అధికారులు దృష్టి సారించాలన్నారు. ఆదాయ వృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని హెచ్ఎండీఏ , టీజీఐఐసీ లను ముఖ్యమంత్రి ఆదేశించారు. వాణిజ్య పన్నులు, ఎక్సైజ్, మైనింగ్ వంటి శాఖల్లో లీకేజీలను పూర్తిగా అరికట్టాలని సూచించారు. నిరంతర పర్యవేక్షణ కోసం ప్రత్యేకంగా ఒక 'చేసింగ్ సెల్ ' ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కార్యకలాపాల నిర్వహణను మెరుగు పరిచేందుకు ఆయా శాఖల సామర్థ్యాలను పెంచాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. లబ్ధిదారుల జాబితాలను ఏఐ ( AI) సాంకేతికతతో అనుసంధా నం చేయాలని సూచించారు.

రాబోయే బడ్జెట్ ఊహాజనితంగా కాకుండా వాస్తవికంగా ఉండాలని , భూసేకరణ, పెండింగ్ ప్రాజెక్టుల నిధుల కేటాయింపులకు ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు. అన్ని రంగాలకు ప్రభుత్వ మద్దతు ఉంటుందని స్పష్టం చేస్తూనే.. ఆదాయ వృద్ధి , నిధుల సమీకరణలో నిర్లక్ష్యాన్ని సహించేది లేదని ముఖ్యమంత్రి హెచ్చరించారు.

**PTC/HYD**

**KTR:**

కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలనా వైఫల్యాలు , అవినీతి, రాష్ట్రంలో నెలకొన్న వ్యవసాయ సంక్షోభంపై తెలంగాణలో ఎక్కడైనా బహిరంగ చర్చకు రావాలంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు తారక రామారావు సవాల్ చేశారు. తెలంగాణను దివాలా తీసిన రాష్ట్రంగా ముఖ్యమంత్రి పదేపదే అభివర్ణించడాన్ని తీవ్రంగా ఖండించిన కేటీఆర్ , తాను వాస్తవాలతో ఈ ప్రభుత్వ వైఫల్యాలను నిరూపించలేకపోతే తన పదవికి రాజీనామా చేసి రాజకీయాల నుండి శాశ్వతంగా తప్పుకుంటానని సంచలన ప్రకటన చేశారు. రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న ఆర్థిక ఇబ్బందులకు కాంగ్రెస్ నాయకత్వం సాగిస్తున్న దోపిడీయే ప్రధాన కారణమని ఆరోపించారు.

**DESK**

**BANDI:**

బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ పేరును హేళన చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను కేంద్ర మంత్రి బండి సంజయ్ ఖండించారు. బీజేపీని తక్కువ అంచనా వేయొద్దని, గతంలో ఇంతకంటే శక్తివంతమైన నాయకులను , పెద్ద ప్రభుత్వాలనే తమ పార్టీ ఓడించిందని హెచ్చరించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరును చూస్తే , బీజేపీ తెలంగాణలో చాలా వేగంగా పుంజుకుంటుందని అన్నారు.

**DESK**

**PONNAM – SIR:**

రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో అప్రమత్తంగా ఉండాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఓటర్ల ను కోరారు. నిజామాబాద్ జిల్లా ఆర్మూర్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ... ఓట్ల అక్రమ తొలగింపులను నిరోధించడానికి బూత్ లెవెల్ ఆఫీసర్లతో సమన్వయం చేసుకునేందుకు కాంగ్రెస్ పార్టీ బూత్ లెవెల్ అసిస్టెంట్లను నియమించిందని తెలిపారు. బీజేపీ నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం ఎన్నికల సంఘాన్ని దుర్వినియోగం చేస్తోందని, గత 12 ఏళ్లుగా తెలంగాణ విభజన హామీలను నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు.

**PTC/NZB**

**RAMCHANDER RAO:**

బీజేపీ జాతీయ నాయకుడు నితిన్ నబిన్ తెలంగాణ పర్యటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు తీవ్రంగా ఖండించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టి ఏడాది పూర్తయిన సందర్భంగా రాంచందర్ రావు మీడియాతో మాట్లాడుతూ... రేవంత్ రెడ్డి వ్యాఖ్యల వెనుక అధికారాన్ని కోల్పోతామనే భయమే ప్రధాన కారణమని విమర్శించారు. నితిన్ నబిన్ తెలంగాణలో జరుగుతున్న "ఆర్ఆర్ టాక్స్" వసూళ్లను బహిర్గతం చేయడం తో పాటు, మూసీ ప్రాజెక్ట్ నిధులను ఢిల్లీకి మళ్లిస్తున్నారన్న వాస్తవాలను ప్రజలకు తెలియజేయడం వల్లే ముఖ్యమంత్రి తీవ్ర అసహనానికి గురవుతున్నారని పేర్కొన్నారు.

**PTC/HYD**

**BRS:**

స్థానికంగా నీటి కొరత ఉన్నప్పటికీ కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ బ్యారేజీ నుండి నీటిని మళ్లించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని మాజీ మంత్రి హరీష్ రావు ఆరోపించారు. కరీంనగర్‌లో ఈరోజు జరిగిన బీఆర్ఎస్ నియోజకవర్గ స్థాయి ఆయన సమావేశంలో మాట్లాడుతూ... తెలంగాణ ఉద్యమంలో కరీంనగర్ చారిత్రక పాత్రను , అక్కడ చంద్రశేఖరరావు

సాధించిన ఎన్నికల విజయాలను గుర్తు చేశారు. ప్రాజెక్టును ఉపయోగించుకోవడానికి బదులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజకీయం చేస్తున్నారని ఆరోపించారు.

**PTC/KMN**

**BABHLI:**

నిర్మల్ జిల్లా, ధర్మాబాద్ తాలూకాలో మహారాష్ట్ర, తెలంగాణ నీటి పారుదల శాఖ అధికారులు బాబ్లీ ప్రాజెక్టు నుంచి నిల్వ ఉన్న నీటిని విడుదల చేసేందుకు గోదావరి నదిపై ఉన్న 14 గేట్లను ఎత్తి వేశారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు, దిగువ ప్రాంతాలకు నీటిని అందించేందుకు ఈ గేట్లు ఈరోజు నుండి అక్టోబర్ 28 వరకు తెరిచి ఉంచుతారు.

**PTC/NRML**

**ఆది శ్రీనివాస్**

ప్రతి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా , కొత్తపేట గ్రామంలో ఆర్టీసీ బస్సుకు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ...

బైట్ ... ఆది శ్రీనివాస్, ప్రభుత్వ విప్

పిటిసి, సిరిసిల్ల

**RTC:**

బెంగళూరు, హైదరాబాద్ మధ్య నడిచే ఏసీ స్లీపర్ , నాన్-ఏసీ బస్సుల బోర్డింగ్ , ఎక్కే, దిగే పాయింట్లను తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ పెంచింది. ప్రయాణికుల సౌకర్యార్థం ప్రధాన కేంద్రాల మీదుగా వెళ్లేలా ఈ మార్గాలను క్రమబద్ధీకరించారు. బెంగళూరులో ఎలెక్ట్రానిక్ సిటీ , మెజెస్టిక్ ప్రాంతాలతో సహా పీన్యా , చందాపురా, మరాఠహళ్లి మార్గాలలో స్టాప్‌లను అదనంగా చేర్చారు.

**PTC/HYD/DESK**

**RPF:**

ఆపరేషన్ అమానత్ లో భాగంగా 2026 జనవరి నుండి జూన్ మధ్య కాలంలో ప్రయాణికులు పోగొట్టుకున్న 2.24 కోట్ల రూపాయలకు పైగా విలువైన వస్తువులను సికింద్రాబాద్ రైల్వే భద్రతా దళం (RPF) - బాధితులకు అందజేసింది. జనవరి 2024 నుండి ఈ డివిజన్ 2,747 కేసులను పరిష్కరించి, 7.28 కోట్ల విలువైన ఆస్తులను తిరిగి అప్పగించింది.

**PTC/ HYD**

**OSMANIA:**

దేశంలోనే మొట్టమొదటిసారిగా ఒకేసారి ఐదు అవయవాల మార్పిడి సర్జరీని నిర్వహించి ఉస్మానియా జనరల్ హాస్పిటల్ వైద్యులు చరిత్ర సృష్టించారు. సిరిసిల్లకు చెందిన 30 ఏళ్ల వ్యక్తికి 36 గంటల పాటు శ్రమించి.. జీర్ణాశయం , డ్యూడెనమ్, ప్యాంక్రియాస్, చిన్న ప్రేగు, కుడి వైపు పెద్ద ప్రేగులను విజయవంతంగా మార్పిడి చేశారు. ఈ విజయాన్ని సాధించిన వైద్య బృందాన్ని ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అభినందించారు.

**PTC/HYD/DESK**

**గంజాయి దహనం**

వివిధ కేసుల్లో స్వాధీనం చేసుకున్న సుమారు 950 కిలోల గంజాయిని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డ్రగ్ డిస్పోజల్ కమిటీ ఈరోజు దహనం చేశారు. దహనం చేసిన గంజాయి విలువ సుమారు 4 కోట్ల 75 లక్షల రూపాయల విలువ ఉంటుందని ఎస్పీ రోహిత్ రాజ్ తెలిపారు.

పీటీసీ, భద్రాద్రి కొత్తగూడెం

**కడియం**

పేదల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ దేశంలో ఎక్కడా లేనటువంటి సంక్షేమ పథకాలను తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తోందని స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. ఈరోజు స్టేషన్ ఘనపూర్ పట్టణ కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన

కల్యాణ లక్ష్మి-షాదీ ముబారక్ , ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణి కార్యక్రమానికి కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

పిటిసి, జనగామ

**ఆపరేషన్ ముస్తాన్**

జోగులాంబ గద్వాల జిల్లాలోని బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనే లక్ష్యంగా ఈరోజు నుంచి 31 వరకు ఆపరేషన్ ముస్తాన్ నిర్వహిస్తున్నామని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో 14వ ఆపరేషన్ ముస్తాన్ కో-ఆర్డినేషన్ సమావేశం నిర్వహించారు.

పిటిసి, గద్వాల జిల్లా

**విజయ రమణారావు**

ఆయిల్‌పామ్ సాగు ద్వారా రైతులు స్థిరమైన ఆదాయం పొందే అవకాశం ఉందని , ప్రతి రైతు ఆయిల్‌పామ్ సాగు వైపు అడుగులు వేయాలని ప్రభుత్వ విప్ , పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు అన్నారు. ఈరోజు ఎలిగేడు మండలం, శివపల్లి గ్రామంలో కలెక్టర్ కోయ శ్రీహర్షతో కలిసి ఆయిల్ ఫామ్ మెగా ప్లాంటేషన్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ... ఈ ఏడాది ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తక్కువగా ఉండే అవకాశం ఉన్నందున, తక్కువ నీటితో పండే పంటల సాగుపై దృష్టి పెట్టాలని రైతులను కోరారు.

పిటిసి, పెద్దపల్లి

**నిర్మల్ జిల్లా కలెక్టర్**

ప్రభుత్వ మాతా, శిశు ఆసుపత్రిలో సాధారణ ప్రసవాల సంఖ్యను పెంచాలని నిర్మల్ జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా వైద్యాధికారులను ఆదేశించారు.

పిటిసి, నిర్మల్

**జాతీయ వైద్యుల దినోత్సవ వేడుకలు**

జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈరోజు హనుమకొండ జిల్లా రెడ్ క్రాస్ భవన్‌లో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ ముఖ్య అతిథిగా హాజరై... భారతరత్న డాక్టర్ బిధాన్ చంద్ర రాయ్ జయంతి , వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

పిటిసి, వరంగల్